## కేటీఆర్‌కు లక్షకు పైగా మెజార్టీ ఖాయం

- బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నేతలు



కాంగ్రెస్ నాయకుడు రాజు, బీజేపీ నాయకుడు ప్రవీణ్‌కు బీఆర్‌ఎస్ కండువా కప్పి ఆహ్వానిస్తున్న బొల్లి రామ్మోహన్, రాజన్న

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 15: మంత్రి కేటీఆర్‌కు లక్షకు పైగా మెజార్టీ ఖాయమని బీఆర్‌ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీపీ పడిగెల మానస పేర్కొన్నారు. బీఆర్‌ఎస్‌లో తంగళ్లపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేరారు. ఈమేరకు బీఆర్‌ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్ సమక్షంలో కాంగ్రెస్ నాయకుడు దారంగుల రాజు, బీజేపీ నాయకుడు ముద్దం ప్రవీణ్ బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలను కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోడి అంతయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సద్దరోజ, పడిగెల రాజు, కోడం సంధ్యారాణి, అవదూత మహేందర్, సిలువేరి సంజీవ్, రామాగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, రెడ్డి పరశురాములు, నేరెల్ల అనిల్ ఉన్నారు.

## బీఆర్‌ఎస్ పథకాలకు ఆకర్షితులయ్యే చేరికలు



చీకోడులో వివిధ సంఘాలకు చెందిన యువకులకు కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నాయకులు

ముస్తాబాద్, అక్టోబర్ 15: కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ సంఘాలకు చెందిన యువకులు బీఆర్‌ఎస్‌లోకి వస్తున్నారని జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ పేర్కొన్నారు. చీకోడులో 40 మంది మాల మహానాడు సభ్యులు, 40 మం ది మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు పార్టీలోకి రావడంతో బీఆర్ ఎస్ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, ఉపసర్పంచ్ గున్నాల నాగరాజుగౌడ్, ఎంపీటీసీ పడిగె సవిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మెన ఆంజనేయులు, ఆంజనేయులు, మాజీ సర్పంచులు పోతిరెడ్డి రాజయ్య, కాంపల్లి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు దేవరాజు, యూత్ అధ్యక్షుడు ఎల్లం, కొప్పు లక్ష్మణ్, మల్లేశ్, దేవేందర్, గణేశ్, రాజు, కరెడ్ల యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం

ముస్తాబాద్, అక్టోబర్ 15: పోతుగల్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం చైర్మన్, డైరెక్టర్లకు బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. మండలంలోని నామాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, డైరెక్టర్లు కొత్తపల్లి నారాయణ, జుకంటి ప్రమోదరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ కన్వీనర్ కల్వకుంట్ల గోపాలరావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు సర్వర్ పాషా, మండల కో–ఆప్షన్ మాజీ సభ్యుడు అన్వర్ పాషా పాల్గొన్నారు.

## రేవంత్‌పై భగ్గుమన్న మున్నూరుకాపులు

గంభీరావుపేట, అక్టోబర్ 15: మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ సభ్యులు ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ ఖబడ్దార్ అంటూ వారు నినదించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కూర సురేశ్, సభ్యులు కొమిరిశెట్టి లక్ష్మణ్, గంట అశోక్, గంద్యాడపు రాజు, చిట్టంపల్లి భిక్షపతి, ఆంజనేయులు, నిరంజని, గురువయ్య, మహేశ్, శ్రావణ్, రవి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మున్నూరు కాపు సంఘం సభ్యులు



గంభీరావుపేట: గజసింగవరంలో మాట్లాడుతున్న కొండూరి రవీందర్‌రావు



ఎల్లారెడ్డిపేట: అగ్రహారంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# అభివృద్ధి ప్రదాతను ఆశీర్వదిద్దాం

- ఇంటింటి నుంచి కేసీఆర్ సభకు తరలి రావాలి
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని గ్రామగ్రామాన సమావేశాలు
- ఇంటింటా బొట్టు పెట్టి ఆహ్వానం

గంభీరావుపేట, అక్టోబర్ 15: పేదల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణను అభివృద్ధి చేసిన ప్రదాత సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు ఇంటింటి నుంచి తరలి వచ్చి విజయవంతం చేయాలని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని గజసింగవరం, ముచ్చర్లలో ఆదివారం బీఆర్‌ఎస్ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, ఆయా కుల సంఘాల సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి మాట్లాడారు. మండలంలోని 21 గ్రామాల నుంచి 15వేలకు పైగా మంది కేసీఆర్ సభకు తరలి వచ్చి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. సమావేశాల్లో జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, సర్పంచ్ సుతారి బాలరాజు, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, లింగన్నగారి దయాకర్‌రావు, సుతారి సంపూర్ణ, చెవుల మల్లేశం, అనిల్, మల్లయ్య, కోల రాజు, రవీందర్‌రెడ్డి, దేవరెడ్డి, గాదం లింగం ఉన్నారు.

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 15: మంత్రి కేటీఆర్ నాయకత్వంలో సిరిసిల్ల పట్టణం అభివృద్ధిలో తెలంగాణకే ఆదర్శంగా నిలిచిందని బీఆర్‌ఎస్ యూత్ విభాగం పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 17న సిరిసిల్లలో జరిగే ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మెట్ట రాజు, వరుణ్, షాదబ్, అక్రం, అఫ్రోజ్, మన్సూర్, అంజద్, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 15: సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 28వ వార్డులో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ అడిచెర్ల సాయికృష్ణ, బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు సత్తార్, కార్యదర్శి మ్యాన రవి పాల్గొన్నారు.

గంభీరావుపేట, అక్టోబర్ 15: గంభీరావుపేట గ్రామం నుంచి సీఎం సభకు అధిక సంఖ్యలో తరలివెళ్లి కేసీఆర్‌ను ఆశీర్వదిద్దామని సర్పంచ్ కటకం శ్రీధర్ గ్రామస్తులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 15: ఈనెల 17న సిరిసిల్లలో నిర్వహించే సీఎం కేసీఆర్ పాల్గొనే ప్రజా ఆశీర్వాద సభకు రావాలని బీఆర్‌ఎస్ నాయకులు పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆదివారం హరిదాస్‌నగర్, వెంకటాపూర్, అగ్రహారం, పోతిరెడ్డిపల్లిలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇక్కడ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, ఎంపీటీసీ ఉప్పుల మల్లేశం, మామిండ్ల తిరుపతి బాబు, నాయకులు అందె సుభాశ్, కుంబాల మల్లారెడ్డి, పులి రమేశ్, కోల నర్సయ్య, చాకలి దేవయ్య, తెడ్డు రాజమల్లు, సిరికొండ నాగరాజు, మునిగె దేవయ్య, సుధాకర్‌రావు, లక్ష్మణ్‌రావు, పిల్లి కిషన్, కుడుకల మహేశ్, కనకట్ల తిరుపతి తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్, అక్టోబర్ 15: సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. మండలంలోని చీకోడు, నామాపూర్, గూడెం, ఆవునూర్. రామలక్ష్మణులపల్లె, తుర్కపలిల్లె, తెర్లుమద్ది, పోతుగల్, ముస్తాబాద్‌లో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి ప్రజా ఆశీర్వాద సభకు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. జడ్పీటీసీ గుండం నర్సయ్య, రైతుబంధు మండలాధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, మంత్రి కేటీఆర్ వ్యక్తిగత కార్యదర్శులు కుంభాల మహేందర్‌రెడ్డి, గణరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు కొత్తపల్లి నారాయణ, ప్రమోద్‌రావు, సంతోశ్‌రావు, నర్సింహరెడ్డి, దమ్మ రవీందర్‌రెడ్డి, బైతి నవీన్, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, యాది మల్లేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజాలింగం, మాజీ సర్పంచ్ కృష్ణ, పరుశరాములు, బాలపోచయ్య, యూత్ నాయకులు నాగుల నవీన్, ప్రవీణ్, రాజు, సంతోశ్, అశోక్ పాల్గొన్నారు.



సిరిసిల్ల టౌన్: మాట్లాడుతున్న బీఆర్‌ఎస్‌వై పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 15: సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంతోపాటు మండెపల్లి, లక్ష్మీపూర్, పాపయ్యపల్లె, తాడూరు, చిన్నలింగాపూర్, బాలమల్లుపల్లెలో ప్రచారం చేశారు. ఇంటింటా తిరుగుతూ బొట్టు పెట్టి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వల్లకొండ వేణుగోపాలరావు, సింగిల్ విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, పుర్మాణి రాంలింగారెడ్డి, పడిగెల రాజు, పబ్బతి విజయేందర్‌రెడ్డి, రవీందర్, సద్ద రోజ, పెద్దూరి తిరుపతి, క్యారం జగత్, రామాగౌడ్, మిట్టపల్లి జవహర్‌రెడ్డి, భాస్కర్‌యాదవ్, అనిల్, భిక్షపతి, శ్యాగ దేవేందర్, రాజేశ్వర్‌రావు, తిరుపతి, ప్రవీణ్, ఏసిరెడ్డి రాంరెడ్డి, నరేశ్ ఉన్నారు.

వీర్నపల్లి, అక్టోబర్15: సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం బీఆర్‌ఎస్ శ్రేణులతో ఏర్పాటు చేసిన సన్నాహాక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టో ప్రకటించడంపై గర్జనపల్లిలో సంబురాలు నిర్వహించారు. ఇక్కడ జడ్పీ కో–ఆప్షన్ చాంద్‌పాషా, సర్పంచులు మల్లేశం, లత, కరుణ, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, నేతలు రంజిత్, చంద్రం, రఫి, రామస్వామి, మల్లేశం, చిరంజీవి ఉన్నారు.



తంగళ్లపల్లిలో ఇంటింటా బొట్టు పెట్టి సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ఆహ్వానిస్తున్న ఎంపీపీ మానస, సర్పంచ్ అనిత, ప్రజాప్రతినిధులు, నేతలు



సిరిసిల్ల రూరల్: లక్ష్మీపూర్‌లో సీఎం సభకు ప్రజలను ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజన్న, మండల నాయకులు

## బాధిత కుటుంబానికి కొండూరి పరామర్శ

గంభీరావుపేట, అక్టోబర్ 15: మండలంలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నక్క నవీన్ బాధిత కుటుంబాన్ని ఆదివారం నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పరామర్శించారు. నవీన్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌తో పాటు వ్యవసాయం చేసేవాడు. 22 రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని కొండూరి పరామర్శించి ఓదార్చారు. నవీన్ అకస్మాత్తుగా మృతి చెందడం బాధాకరమని, అధైర్యపడొద్దు అండగా ఉంటామని భార్య అనూషకు వారు సూచించారు. ఆయన వెంట నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, దయాకర్‌రావు, చెవుల మల్లేశం, అనిల్ ఉన్నారు.

## సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 15: మండలంలో రేషన్‌కార్డు ఉన్న ప్రతి ముస్లిం కుటుంబం ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డు కోసం ఉచితంగా ఈకేవైసీ చేయిస్తున్నామని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ముస్లిం మైనార్టీ యూత్ అసోషియేషన్ మండలాధ్యక్షుడు సయ్యద్ షరీఫ్ తెలిపారు. ఆదివారం 60 మందికి ఈకేవైసీ చేయించామన్నారు. మిగతా వారు కూడా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

- కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, అక్టోబర్ 15: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు.